www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 9 ఆగస్టు 2024



కోరంగి స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పోలీస్ స్టేషన్‌ను ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం సాయంత్రం ఆయన స్టేషన్‌కు చేరుకుని రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ సిఐ చైతన్యకృష్ణ, కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్‌పి విక్రాంత్ పాటిల్

ప్రోత్సాహం అందేనా..?

- పారిశ్రామిక రంగంపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం
- మూతబడిన పలు సూక్ష్మ,చిన్న, మధ్య తరహా కంపెనీలు
- కూటమి సర్కారుపైనే ఆశలు



ప్రజాశక్తి – కాకినాడ ప్రతినిధి

సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి జిల్లాలో పూర్తిగా కుంటిపడింది. కరోనా నేపథ్యంలో అనేక పరిశ్రమలు దివాలా తీయగా మళ్లీ పునరుద్ధరణకు నోచుకోలేదు. గత వైసిపి ప్రభుత్వం వాటిపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడంతో అనేక పరిశ్రమలు నేటికీ మూతపడే ఉన్నాయి. వీటిపై ఆధారపడిన అనేకమంది కార్మికులు ఉపాధిని కోల్పోయారు. వాళ్లంతా ఇప్పుడు ఇతర ఉపాధి మార్గాల వైపు మళ్లిపోయారు. పరిశ్రమల ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం రాయితీలు ఇచ్చేది. అయితే వైసిపి ఐదేళ్ల పాలనలో పారిశ్రామిక అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. చిన్న పరిశ్రమల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడంతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మళ్లీ ప్రోత్సాహం లభించే అవకాశం కనిపిస్తుంది. కాకినాడ జిల్లాలో అన్ని రకాల సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సుమారు 76 వేల యూనిట్లు ఉన్నాయి. ప్రస్తుతం సుమారు 400 యూనిట్లు మూతపడి ఉన్నట్లు అధికారులు ఇటీవల జరిగిన సర్వేలో గుర్తించారు. ఈ సర్వేలో మొత్తం యూనిట్లను సర్వే చేయాల్సి ఉండగా సుమారు 3,400 యూనిట్లు పని చేస్తున్నట్లుగా గుర్తించారు. 400 యూనిట్లు పని చేయడం లేదని తేల్చారు.

పరిశ్రమల అభివృద్ధికి అడుగులు పడతాయా.?

జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటయితే రాష్ట్ర పారిశ్రామిక, సామాజిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి అవకాశం ఉంటుంది. అయితే నూతన ప్రభుత్వం పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని, పరిశ్రమల అభివృద్ధికి తగిన రూపొందించాల్సి ఉంది. పారిశ్రామిక అభివృద్ధికి ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పన చేయాల్సి ఉంటుంది. దీని ద్వారా స్వయం ఉపాధి పథకాల ద్వారా ఉద్యోగావకాశాల సృష్టి జరుగుతుంది. చదువుకున్న నిరుద్యోగ యువతలో అప్రంటిస్‌షిప్ ద్వారా నైపుణ్యాలపై శిక్షణ మరియు అభివృద్ధి చేయడానికి వీలు కలుగుతుంది. అయితే గత వైసిపి ప్రభుత్వం పరిశ్రమలను పట్టించుకోకపోగా రాజకీయ పెత్తనంతో సంక్షోభంలో వెళ్లేలా చేసింది. ఈ నేపథ్యంలో ఉన్న పరిశ్రమలకు ఊతమివ్వడంతోపాటు కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. కాకినాడ జిల్లాలో కాకినాడ రూరల్, పెద్దాపురం, సామర్లకోట, తుని, ప్రత్తిపాడు వంటి ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాలు ఉన్నాయి. అలాగే రమణయ్యపేట, సర్పవరంలలో ఆటోనగర్, పారిశ్రామిక వాడలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. దీంతో కొత్త ప్రభుత్వం ఉన్న పరిశ్రమలను అభివృద్ధి చేయడంతోపాటు కొత్త సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలను అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కోరుతున్నారు.



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్

లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలోని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, సహకార, మార్కెటింగ్, లీడ్ బ్యాంక్, అటవీ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా వ్యవసాయ అనుబంధ రంగాల్లో పురోగతి సాధించేలా పని చేయాలన్నారు. జిల్లాలో సాగు, దిగుబడి శాతాన్ని పెంచేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 50,500 కౌలు రైతులకు కార్డులు పంపిణీ చేశారన్నారు. సిసిఆర్‌సి కార్డులు నూరు శాతం పంపిణీ పూర్తి చేసి, కౌలు రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ-క్రాప్ నమోదు, ప్రకృతి వ్యవసాయం కార్యకలాపాలపై దృష్టి పెట్టాలన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని దానికి కనుగుణంగా పశుసంవర్థక శాఖలో పశువుల షెడ్లు నిర్మాణం చేపట్టాలన్నారు. పాడి రైతులకు వర్కింగ్ క్యాపిటల్ కింద రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా గోదాములు, వాటి సామర్థ్యం వివరాలు సేకరించాలని ఆయన తెలిపారు. మత్స్య శాఖ ద్వారా పిఎంఎంఎస్‌వై కింద లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. సహజ వనరులను దృష్టిలో ఉంచుకుని ప్రైమరీ సెక్టార్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఒ పి.త్రినాథ్, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖల జెడిలు ఎన్.విజయకుమార్, ఎస్.సూర్య ప్రకాశరావు, మత్స్య శాఖాధికారి కరుణాకర్, మార్కెటింగ్ ఎడి ఎం.దుర్గాప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, సబ్ డిఎఫ్ఒ టి.అనూష, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ ప్లాంటేషన్ నిర్వహణకు స్థల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ

అర్బన్ ఫారెస్ట్ ప్లాంటేషన్ కార్యక్రమ నిర్వహణకు నగరంలోని పలు ప్రాంతాను కమిషనర్ వి.భావన పరిశీలించారు. ఈనెల 12 నుంచి 15వ తేదీల మధ్య కాకినాడలో నిర్వహించబోయే అర్బన్ ప్లాంటేషన్ కార్యక్రమానికి సిఎం, డిప్యూటీ సిఎం హాజరుకానున్న నేపథ్యంలో స్థల పరిశీలన చేశారు. కాకినాడ మెక్లారిన్ హైస్కూల్ గ్రౌండ్ ఆవరణ, ఆర్‌ఆర్ నగర్లోని పార్క్, ప్రభుత్వ ఐటిఐ కళాశాల గ్రౌండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయా మైదానాల వివరాలు అడిగి తెలుసుకుని, టౌన్ ప్లానింగ్, ఉద్యానవన శాఖ విభాగ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి హరిదాసు, ఎంహెచ్ఒ పృథ్వీచరణ్, ఎడి హెచ్.సిరిల్ పాల్గొన్నారు.



స్థల పరిశీలన చేస్తున్న కమిషనర్ భావన

విషజ్వరాలతో వాకతిప్ప ప్రజలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని వాకతిప్ప గ్రామాన్ని విషజ్వరాలు చుట్టుముట్టాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు సతీష్‌చంద్ర కాలనీ వర్షపు నీరు ముంచెత్తింది. వర్షపు నీరు బయటకు పోయేందుకు అవకాశం లేకుండా పోయింది. ఎక్కువ రోజులపాటు నీరు నిల్వ ఉండిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో ప్రజలు విషజ్వరాల భారిన పడ్డారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రులతోపాటు, పిఎంపి క్లినిక్లులతో రోగులు నిండిపోతున్నారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో రోగాలభారిన పడ్డా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే పరిస్థితి కొత్తపల్లి, కుతుకుడుమిల్లి, ఉప్పాడ, అమీనాబాద్ తదితర గ్రామాల్లోనూ నెలకుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విషజ్వరాలను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



పిహెచ్‌సిలో వైద్య పొందుతున్నజ్వరపీడితులు

మాజీ సిఎం బుద్ధదేవ్‌కు సిపిఎం ఘన నివాళి

ప్రజాశక్తి - కాకినాడ

సిపిఎం అగ్ర నేత, పశ్చిమబెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సిపిఎం జిల్లా కమిటీ ఘనంగా నివాళులర్పించింది. గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో సంతాప సభ నాయకులు కె.వీరబాబు అధ్యక్షతన జరిగింది. తొలుతగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య 2001 నుంచి 2011 వరకూ 11 ఏళ్ల బెంగాల్ రాష్ట్రానికి సిఎంగా సేవలందించారని అన్నారు. బెంగాల్ రాష్ట్రాన్ని ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఆయన విశేషమైన కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కెఎస్.శ్రీనివాస్, నాయకులు కె.సింహాచలం, ఎం.విజయకుమార్, టి.రాజా, వి.చంద్రరావు, సత్యనారాయణ, మంజన్ పాల్గొన్నారు.



భట్టాచార్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు



జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దొరబాబు

అంబేద్కర్, జగజీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని ఆర్.బి కొత్తూరు ఇందిరమ్మ కాలనీలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్, బాబు జగజీవన్‌రామ్ విగ్రహాలను వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం వారు చేసిన సేవలను దొరబాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, సామర్లకోట మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఊబా జాన్ మోసెస్, కౌన్సిలర్ ఆవాల లక్ష్మీ నారాయణ, సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, వైసిపి నాయకులు సత్తిబాబు, గోలి రామారావు పాల్గొన్నారు.

10న పైడాలో ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈ నెల 10న పటవల పైడా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ పైడా సత్య శ్రీరామ్ గురువారం ప్రకటనలో తెలిపారు. వికాస సంస్థతో కలిసి తమ కళాశాల సంయుక్తంగా ఈ ఎంపికలు నిర్వహిస్తున్నామన్నారు. 2021-22, 2023-24 మధ్య కాలంలో ఇంజనీరింగ్, ఏదైనా డిగ్రీ, పీజీ కోర్సు పూర్తి చేసి 28 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న విద్యార్థులు సర్టిఫికెట్స్ జెరాక్స్ కాపీలతో హాజరు కావాలన్నారు.

కార్టూ'నిజం'



నువ్ కట్టిన డబ్బులు జిఎస్‌టీకి సరిపోయాయయ్యా... అసలు ప్రీమియం సొమ్ములు చెల్లించాలి మరి..!

ప్రశాంతంగా విద్యా కమిటీల ఎన్నికలు

జిల్లాలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్‌ఎంసి) ఎన్నికలు ప్రశాంతంగా గురువారం ముగిశాయి. కొన్ని స్కూల్స్‌లో ఎన్నికలు ఏకగ్రీవం కాగా, మరొకొన్ని స్కూల్స్‌లో కమిటీ సభ్యులను విద్యార్థుల తల్లీదండ్రులు ఎన్నికున్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ నగరంలోని గాంధీనగర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్‌గా అక్కవరపు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షురాలుగా టేకుమూడి అరుణ, కోఆప్షన్ సభ్యురాలుగా నమ్మి సత్యవాణి, సభ్యులుగా సైతన రమ్య, చిన్ని సత్యశ్రీ, కన్నవరపు సుబ్బలక్ష్మి, కొల్లుబోయిన వెంకటలక్ష్మి, షేక్ మార్తా, నూకపెయ్యి రాజేంద్రప్రసాద్, అడపా రమేష్ కుమార్, కోట నాగలక్ష్మి, బండి చంద్ర, పి మాణిక్యాంబ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. **కోటనందూరు** మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలు మొత్తం 32 విద్యా సంస్థలకు ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఎంఇఒ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. ఒక్కొక్క విద్యాసంస్థల్లో 15 మంది సభ్యులతో కూడిన కమిటీలో ఒకరు ఛైర్మన్, మరొకరు వైస్ ఛైర్మన్లగా ఎంపికయ్యారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు వారితో ప్రమాణస్వీకారం చేశారు. **రౌతులపూడి** మండలంలోని 46 పాఠశాలల్లో ఎస్‌ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లతో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ఎన్నికలను ఎంపిడిఒ ప్రేమ్ సాగర్, ఎంఇఒ-2 గాడి కొండబాబు పర్యవేక్షించారు. **పెద్దాపురం** మండల పరిధిలోని 79 ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్‌ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎంఇఒలు విఆర్‌కె.చౌదరి, ప్రభాకరశర్మ తెలిపారు. గుడివాడ, కాండ్రకోట, చదలాడ, వాలు తిమ్మాపురం, జి.రాగంపేట గ్రామాల్లో జరిగిన ఎన్నికల్లో ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా ఎస్ఐ మౌనిక ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. **కాజులూరు** మండలంలో 68 పాఠశాలల్లో జరిగిన ఎస్‌ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎంఇఒ డేవిడ్ తెలిపారు. కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్నం లోపే కమిటీ సభ్యుల ఎంపిక జరిగిందని, మరికొన్ని పాఠశాలల్లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగాయని తెలిపారు. **తాళ్లరేవు** మండలంలోని 76 పాఠశాలల్లో ఎస్‌ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అయితే గాడిమొగ పంచాయతీ పెదవలసల ప్రాథమిక పాఠశాలలో 15 మంది సభ్యుల ఎన్నిక జరిగినప్పటికీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరగలేదు. అధికార, వైసిపి వర్గాలు ఛైర్మన్ పదవికి పోటీ పడటంతో ఎన్నికను వాయిదా వేశారు. జిల్లాస్థాయి అధికారులు అనుమతి తీసుకుని త్వరలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు నిర్వహిస్తామని ఎంఇఒ ఎ.మంగాయమ్మ తెలిపారు. **సామర్లకోట** పట్టణ, మండలం పరిధిలో ఉన్న 75 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నత పాఠశాలల్లో ఎస్‌ఎంసి ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య తెలిపారు. మూడు పాఠశాలల్లో ఏకగ్రీవంగా ఎన్నిక జరగ్గా, 72 పాఠశాలల్లో ఓటింగ్ విధానంలో ఎన్నిక జరిపామన్నారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ఉన్నతికి ఎస్‌ఎంసి కమిటీలు సహకరించాలని డిప్యూటీ డిఇఒ కె.వెంకటేశ్వరరావు కోరారు. **శంఖవరం** మండలంలో ఉన్న 48 ప్రభుత్వ స్కూల్లో ఎస్‌ఎంసి ఎన్నికల ప్రశాంతంగా జరిగాయి. 39 స్కూల్లో కమిటీలు ఏకగ్రీవం కాగా, తొమ్మిది పాఠశాలలో ఎన్నికలు జరిగాయని ఎంఇఒ రమణ తెలిపారు. **గండేపల్లి** మండలంలోని 41 ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎంఇఒ కెహెచ్.నాయక్ తెలిపారు. తాళ్లూరులో ఎన్నికలు జరగగా మిగిలిన స్కూల్స్‌లో ఏకగ్రీవంగా కమిటీ సభ్యులు ఎన్నికయ్యారని తెలిపారు. **ఏలేశ్వరం** మండలంలోని 12 గ్రామాలు, నగర పంచాయతీలోని 40 పాఠశాలలకు ఎస్‌ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎంఇఒ బి.అబ్బాయి తెలిపారు. **కిర్లంపూడి** మండలంలో ఉన్న 41 ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్‌ఎంసి ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎంఇఒ జోసఫ్ తెలిపారు. ఎన్నికైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లతో స్కూల్ హెచ్‌ఎంలు ప్రమాణం చేశారు. **కరప** మండలంలోని 65 పాఠశాలలో ఎస్‌ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎంఇఒలు కెబి.కృష్ణవేణి, పి.సత్యనారాయణ తెలిపారు. ఈ కమిటీలు రెండు సంవత్సరాలపాటు చెల్లుబాటులో ఉంటాయని వారు వెల్లడించారు. **జగ్గంపేట** మండలంలోని 41 పాఠశాలలో ఎస్‌ఎంసి ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎంఇఒ ఆర్.స్వామి తెలిపారు. మిగిలిన 6 పాఠశాలల్లో చేతులెత్తి విధానంలో ఎన్నికలు జరిగాయి.



సామర్లకోటలో ఎస్‌ఎంసి కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎంఇఒ



కోటనందూరులో ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

చెక్ పోస్ట్‌తో బారులు తీరిన లారీలు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ పోర్టుకు అక్రమంగా వెళ్తున్న బియ్యంను అడ్డుకునేందుకు నూతనంగా ప్రభుత్వ ఆదేశాలో చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్ట్‌ను విశాల మైన ప్రదేశంలో కాకుండా ఇరుకుగా ఉండే పోర్టు ప్రాంతంలో దీన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఈ రదహదారిలో వెళ్లే లారీలను తనిఖీలు చేసేందుకు చెక్‌పోస్టు సిబ్బంది నిలు పుదల చేస్తున్నారు. దీంతో పెద్దఎత్తున లారీలు బారులు తీరి నిలిచిపోతున్నాయి. లారీ యాజమానులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీల్లో సరుకును ఎగుమతి చేసేందుకు సుమారు ఆరు నుంచి ఎనిమిది గంటల సమ యం పడుతుందని వారు చెబుతున్నారు. చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడాన్ని తాము ఆహ్వానిస్తున్నామని, సరైన ప్రదేశంలో అది ఏర్పాటు చేయకపోవడం పట్ల ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొన్నారు.



పోర్టు రోడ్డులో నిలిచిపోయిన లారీలు

పోలేకుర్రులో రహదారులు నిర్మిస్తాం

ప్రజాశక్తి - తాళ్లరేవు

పోలేకుర్రు ప్రాంతంలో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఎంపిపి రాయుడు సునీత అన్నారు. గురువారం పంచాయతీ పరిధిలోని గొల్లలపేట, బిసి కాలనీలను పరిశీలించారు. సరైన రహదారి సౌకర్యం లేక పలుచోట్ల ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ప్రజలు వాపోయారు. ప్రాధాన్యత క్రమంలో పంచాయతీ పరిధిలో రహదారులు నిర్మిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయుడు గంగాధర్, జక్కల ప్రసాద్‌బాబు, ఎరుపల్లి వీరన్న, పంచాయతీ కార్యదర్శి జ్యోతి సుధ, సిబ్బంది పాల్గొన్నారు.



ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎంపిపి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయ పీడర్ లైన్‌పై ట్రీ క్లియరెన్స్, మరమ్మతుల కారణంగా ఈనెల 9వ తేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పెద్దాపురం పరిధిలోని ఇండస్ట్రీస్ ఏరియా, ఎన్‌టిఆర్ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ఆయా ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు.

ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి నగర పాలక సంస్థ కమిషనర్ వి.భావన క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు. నగరంలోని డెయిరీ ఫారం సెంటర్ సమీపంలోని పావురాల తూము నుంచి పల్లంరాజు నగర్ ఒకటో వీధికి వెళ్లే దారిలో రాకపోకలు పునరుద్ధరించాలని ఇటీవల స్థానికులు కొందరు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని గురువారం కమిషనర్ క్షేత్ర స్థాయి పరిశీలిన చేశారు. రహదారిలో నెలకున్న సమస్యలను ఆమె స్వయంగా గమనించారు. టౌన్ ప్లానింగ్ డిసిపి హరిదాసును వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని సుంకరపాలెం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎస్‌బి. మాణిక్యాంబ పాల్గొని మాట్లాడారు. తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివని, బిడ్డకి తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకే కాకుండా తల్లికి మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఎస్‌ఎంసి ఎన్నికల్లో రాజకీయాలు తగదు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కమిటీల ఎన్నికల్లో రాజకీయాలు తగదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు అన్నారు. గురువారం జరిగిన ఎస్‌ఎంసి ఎన్నికల్లో పాల్గొని విద్యార్థుల తల్లీతండ్రులకు ఓటు హక్కు కల్పించే విషయంలో రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొనడం ఆక్షేపణీయమన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

వేతనాలు ఇవ్వకపోతే ఎలా బతకాలి..?

ప్రజాశక్తి - కాకినాడ

సమగ్ర శిక్ష అభియాన్లో ఇంటిగ్రేటెడ్ ఎడ్యు కేషన్ రిసోర్స్ టీచర్స్‌గా పనిచేస్తున్న ఉద్యోగులకు నేటికీ వేతనాలు రాకపోవడంతో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, తక్షణం వేతనాలు విడుదల చేయాలని డిఇఒ రమేష్‌ను కోరారు. గురువారం సిఐటియు ఆధ్వ ర్యంలో ఐఇఆర్‌టి ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చెక్కల రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి డిఇఒను కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక వికలాంగులైన విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తమ కాళ్లపై నిలబడేలా చేయడంలో ఐఇఆర్‌టి టీచర్లు అనేక సంవత్సరాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. సమగ్రశిక్ష రాష్ట్ర అధికారులు ఉద్యోగుల సర్వీసును రెన్యూవల్ చేసే క్రమంలో కోర్టులకు వెళ్లకూడదని, జీతాలు పెంచమనిగానీ, మినిమం టైం స్కేల్ అమలు చేయమని గాని ఎప్పుడూ కోరకూడదని, ఉద్యోగులను ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎటువంటి ముందస్తు నోటీసు హెచ్చరిక చేయకుండానే తొలగించేందుకు అంగీకరించాలని ఒత్తిడి చేయడం దారుణమన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగానికి విరుద్ధమని, ఉద్యోగుల ప్రాథమిక హక్కులను భంగం కలిగించే చర్యలని అన్నారు. తక్షణం బకాయి వేతనాలు విడుదల చేయాలని, ఒప్పందం నుంచి అభ్యంతరకర నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు వై.వెంకటలక్ష్మి, కోశాధికారి జిఎన్.ప్రసన్న, కమిటీ సభ్యులు పి.జ్యోతి, ఎం.ఆశీర్వాదం, ఆర్.వరలక్ష్మి, కె.శ్రీనివాస్, ఎన్.మల్లీశ్వరి, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.



డిఇఒ రమేష్‌కు వినతిపత్రం ఇస్తున్న దువ్వా శేషబాబ్జి

వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ



వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - పిఠాపురం

వయనాడ్ బాధితుల సహాయార్థం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. గురువారం గొల్లప్రోలులో .జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ పిలుపుమేరకు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించడం జరుగుతుందన్నారు. కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి బీభత్సం సృష్టించిందన్నారు. ఆపద సమయంలో అండగా ఉండాల్సిన కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం దారుణం అన్నారు. ఇటువంటి ప్రకృతి విపత్తు వల్ల బాధించబడిన వారికి అండగా అందరం ఏకమై నిలబడాలన్నారు. బాధితులకు తమ వంతు సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూరాకుల సింహాచలం, న్యాయవాది భాస్కర్, జనవిజ్ఞాన వేదిక నాయకులు నానిబాబు, సూర్యనారాయణ, బుల్లబ్బాయ్, రాఘవ పాల్గొన్నారు.

దమ్ము ట్రాక్టర్లతో రహదారులు ధ్వంసం


మండలంలో రోడ్డుపై ఇనుప చక్రాలతో వెళ్తున్న దమ్ము ట్రాక్టర్

ప్రజాశక్తి - కోటనందూరు
కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రహదారులు నిర్లక్ష్యంతో ధ్వంసం అవుతున్నాయి. ఖరీఫ్ సాగు నేపథ్యంలో వరి పొలాలు దమ్ము చేసేందుకు రైతులు ఏర్పాట్లు చేసుకున్నారు. గతంలో ఎద్దులకు నాగలి కట్టి దమ్ము చేసే పరిస్థితి ఉండేది. ప్రస్తుత ఆధునిక కాలంలో పొలాల్లో దమ్ము చేసేందుకు ట్రాక్టర్లనే వినియోగిస్తున్నారు. రైతులకు సమయం కలిసివస్తుందనే కారణంతో రైతులు వీటిపైనే మొగ్గు చూపుతున్నారు. కొందరు రైతులు సొంత ట్రాక్టర్లను వినియోగిస్తుండే, మరికొన్ని ఇతరుల నుంచి అద్దె ప్రాతిపదికన రప్పించి దమ్ము చేయించడం జరుగుతోంది. దమ్ము చేసే సమయంలో ట్రాక్టర్లకు ఉండే టైర్లను తొలగించి ఇనుముతో తయారు చేసిన చక్రాలను వినియోగిస్తారు. ప్రారంభంలో ఇనుము చక్రాలను పొలాలలోకి దిగే ముందు బిగించి దమ్ము చేసేవారు. రోడ్డు మీదకు వచ్చేటప్పుడు టైర్లను బిగించుకుని వచ్చే పరిస్థితి ఉండేది. ఎందుకంటే రోడ్డుపై ఇనుప చక్రాలతో వస్తే రోడ్డు ధ్వంసం అవుతాయని, అలా చేస్తే ఆర్ అండ్ బి అధికారులు జరిమానాలు వేసే పరిస్థితి ఉండేది. ఆయితే ప్రస్తుతం ట్రాక్టర్లను వినియోగిస్తున్న కొందరు రైతులతోపాటు, డ్రైవర్లు నిర్లక్ష్యం, సంబంధిత శాఖ అధికారులు అలసత్వం వెరసి రోడ్డు ధ్వంసం అవుతున్నాయి. ఇప్పటికే గత ఐదేళ్ల పాలనలో కనీస మరమ్మతులకు నోచుకోకుండా రోడ్లు ఉన్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రోడ్లు అన్నీ గోతులమయంగా మారిపోయాయి. ఎక్కడ గొయ్యి ఉందో ఎక్కడ సాఫీగా ఉందో తెలియని రీతిలో రోడ్లు ఉన్నాయి. ఆ గోతుల్లో పడి అనేక మంది ప్రమాదాలకు గురౌతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యాయి. దమ్ము ట్రాక్టర్ల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇనుప చక్రాలతో రోడ్లపైకి వచ్చి మరింతగా రోడ్లను ఛిద్రం చేస్తున్నారు. మండలంలోని 17 గ్రామపంచాయతీలలోనూ ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. దమ్ము చక్రాలతో రోడ్లను ధ్వంసం చేస్తున్నారని ఆర్ అండ్ బి, రెవెన్యూ, పోలీసు శాఖకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవటం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి శాఖల మధ్య సమన్వయం ఏర్పాటు చేసి రోడ్లపై తిరిగే దమ్ము ట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, తద్వారా రోడ్లను పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

వృద్ధురాలిని ఢీకొన్న బస్సు

ప్రజాశక్తి - కరప
కరప పాతమార్కెట్ సెంటర్ వద్ద ఆర్‌టిసి బస్సు వృద్ధురాలిని ఢీకొట్టింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని నడకుదురు గ్రామానికి చెందిన బుద్దాల సూరకాంతం పనుల నిమిత్తం కరప గ్రామం వచ్చింది. కరప మెయిన్ రోడ్డు కాండ్రేగుల వెళ్లే జంక్షన్ వద్ద ఆ వృద్ధురాలిని ఆర్‌టిసి బస్సు ఢీకొట్టి కాళ్లపై నుంచి వెళ్లింది. దీంతో ఆమె రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. వృద్ధురాలు అపస్మారక స్థితిలో వెళ్లిపోవడంతో చికిత్స నిమిత్తం స్థానికులు, పోలీసులు 108 వాహనంలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పేకాట శిబిరాలపై దాడి

ప్రజాశక్తి - గోకవరం
పేకాట శిబిరాలపై పోలీసులు గురువారం దాడి చేసి 14 మందిపై కేసులు నమోదు చేశారు. గుమ్మళ్లదొడ్డి, కొత్తపల్లి గ్రామాల్లో పేకాడుతున్నారని అందిన సమాచారం మేరకు ఎస్ఐ పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. గుమ్మళ్లదొడ్డిలో 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.76,500 నగదు, స్వాధీనం చేసుకున్నారు. కొత్తపల్లి గ్రామ శివారులో పేకాట శిబిరంపై హెడ్ కానిస్టేబుల్ జి.శ్రీనివాసరావు సిబ్బందితో దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.6,400 నగదు స్వాధీనం చేసుకున్నారు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం
కె.గంగవరం మండలం అద్దంపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో బుంగ రాజు ఇంటి వద్ద ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్న ఐదుగురుని వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ జానీ బాషా గురువారం తెలిపారు. వారి వద్ద రూ.7,150 లు నగదు, 216 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

జల్ జీవన్ మిషన్ సర్వే చేపట్టాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్
ఆగస్టు 9 నుంచి 13 వరకూ ఇంటింటా జల్ జీవన్ మిషన్ సర్వే చేపట్టి ప్రతి ఇంటికీ అందచేస్తున్న తాగునీరు సరఫరా, ట్యాప్ కనెక్షన్, వాహనాల ద్వారా ఇంటింటికి సరఫరా చేస్తున్న నీరు సక్రమంగా అందుతున్నారా లేదా వంటి సమగ్ర సమాచారం సేకరణ చెయ్యాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సర్వేతో శానిటేషన్ సర్వే కూడా సమాంతరంగా చేపట్టాలని ఆదేశించారు. శుక్రవారం శానిటేషన్ నిర్వహణ తీరును రెండు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తామనిపేర్కొన్నారు. ఎస్‌డబ్ల్యుపిఎస్ షెడ్స్ నూరు శాతం పనిచేసేలా ఎంపిడిఒలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 66 చోట్ల ఎస్‌డబ్ల్యుపిఎస్ షేడ్స్ పని చెయ్యడం లేదని, తక్షణం అవి పని చేసేలా చూడాలన్నారు. పెండింగ్ పన్నుల బకాయిలు వసూలు చేయాలన్నారు. ట్యాక్స్ కలెక్షన్ మరింత వేగవంతం చేయాలని, ఇప్పటి వరకు పన్నులు వేస్తామని తెలిపారు. పన్నుల విధానంపై ఎటువంటి మినహాయింపులూ ఉండవని స్పష్టం చేశారు. ఘన వ్యర్థాల నుంచి సంపద సృష్టి కేంద్రాలు డంపింగ్ యార్డ్ కాని, ఆక్కడ పారిశుధ్య నిర్వహణ వ్యవస్థ లేకపోవడం గుర్తిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.ముఖలింగం, డిపిఒ డి.రాంబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డి.బాలశంకర రావు, డిఆర్‌డిఎ పీడీ ఎంవిఎస్.మూర్తి, డివిజనల్ పంచాయతీ అధికారి నాగలత, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌గా జగనన్న లే అవుట్

ప్రజాశక్తి - సీతానగరం
గుహనిర్మాణ శాఖ డిఇ రఘుదేవపురంలో సుద్దమెట్ట వద్ద జగనన్న ఇళ్ల స్థలాల లే అవుట్‌ను గురువారం పరిశీలించారు. సుద్దమెట్ట వద్ద లబ్దిదారులకు అందించాల్సిన 41 ఎకరాల 81 సెంట్ల భూమిలో డంపింగ్ యార్డ్‌గా గత ఐదేళ్ల రోజుల్లో వేసిన చెత్తను పరిశీలించారు. పంచాయతీ చర్యలపై డిఇ ఆగ్రహం వ్యక్తం చేశారు. 1687 మంది లబ్దిదారులకు పట్టాలు అందజేసిన భూమి చూపించకుండా రెవిన్యూ అధికారులు వదిలేశారు.


వైసిపి కార్యాలయంలో పిల్లి బోస్ పుట్టినరోజు వేడుకలు

రాజ్యసభ సభ్యులు బోస్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి- రామచంద్రపురం
పట్టణ వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమానికి నియోజకవర్గ వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

వైశ్య సంఘం అధ్యక్షునిగా 'నంబూరి'

ప్రజాశక్తి-అమలాపురం
అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ నూతన అధ్యక్షునిగా నంబూరి సత్యనారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా, నంబూరి నరేష్ కోశాధికారిగా కొమ్మూరి వెంకటరావు ప్రసాద్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ వార్షికోత్సవ జనరల్ బాడీ సమావేశం అమలాపురంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని అనంతరం శ్రీ వాసవి కన్యకా సంఘంలో ఆమ్మవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. నంబూరి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ త్వరలో పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ప్రకటించి సేవ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైశ్య సంఘ, ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

12 నుంచి 14 వరకూ శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం
మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు మూడు రోజులపాటు మండల పరిషత్ సమావేశపు హాలులో శిక్షణ ఇస్తున్నట్లు ఎండిఒ జి.ఉషారాణి తెలిపారు. రిసోర్స్ పర్సన్స్ సుభాని, ఎ.భారతి ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణ తరగతుల్లో పంచాయతీరాజ్ చట్టం 1994 ప్రకారం పాలనా విధులు, తప్పనిసరి విధులు, ఐచ్ఛిక విధులు వంటి అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు. అలాగే ఈ విధుల నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, పంచాయతీల అధికారుల పాత్ర, సమావేశాలు, గ్రామ సభల నిర్వహణ, పర్యవేక్షణ తనిఖీలు, ప్రజారోగ్యం, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, తడి - పొడి చెత్తల సేకరణ, కంపోస్టు తయారీ, మార్కెటింగ్, 15వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపు వంటి అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు.

గ్రామంలో ప్రవేశించిన నీరు


ముంపు ప్రాంతంలో పర్యటిస్తున్న చంటిబాబు

ప్రజాశక్తి - గండేపల్లి
మండలంలోని జడ్.రాగంపేట గ్రామంలోని బావి చెట్టు చెరువు నిండి కలిగులు మీదుగా నీరు గ్రామంలోకి ప్రవేశించింది. దీంతో గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు గ్రామంలోకి వచ్చిన నీరు త్వరితగతిన బయటకు వెళ్లేందుకు వీలుగా ప్రొక్లయినర్‌తో కాలువల్లో పేరుకుపోయిన చెత్తను, పూడికను తొలగించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా వర్షాల సమయంలో నీలాద్రిరావుపేటకు చెందిన రాంభద్రయ్య చెరువు, సీతారాంపురంలోని చెరువులు నిండిన తరువాత తమ గ్రామంలోని చెరువు నిండుకుంటున్నాయన్నారు. అనంతరం కలిగుల ద్వారా పంట కాలువ మీదుగా బయటకు పోతాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, రాంబాబు, సాయి, ప్రసాద్ పాల్గొన్నారు.

వికలాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్
స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం వికలాంగులకు ఉపకరణాల గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఎంఎల్ఎ పంతం నానాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో వికలాంగులకు సంబంధించిన ఉపకరణాలకు సంబంధించిన కొలతలు తీసుకున్నారు. శిబిరానికి వచ్చిన వారికి భోజన వసతిని ఎంఎల్ఎ కల్పించారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎంఎల్ఎ అభినందించారు.

ముంపు నీరు పోయేందుకు చర్యలు

ప్రజాశక్తి - తాళ్లరేవు
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల తాళ్లరేవు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. స్థానిక సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి ఆధ్వర్యంలో అధికారులు స్పందించి ముంపు నీరు బయటకు పోయేందుకు చర్యలు చేపట్టారు. స్థానిక పంచాయతీ జల్లావారి పేటలో ముంపు నీరు అధికంగా ఉండడంతో యంత్రాల సహాయంతో తాత్కాలిక డ్రెయినేజీ ఏర్పాటు చేసి నీరు బయటకు పోయేలా చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి బాబు, పంచాయతీ కార్యదర్శి నున్న శంకర్ నారాయణ, వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

బుద్దదేవ్ భట్టాచార్యకు ఘన నివాళి


బుద్దదేవ్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - పెద్దాపురం
పశ్చిమ బెంగాల్ మాజీ సిఎం బుద్దదేవ్ భట్టాచార్యకు సిపిఎం పెద్దాపురం పట్టణ కమిటీ ఘనంగా నివాళులర్పించింది. గురువారం స్థానిక సిఐటియు సుందరయ్య భవనంలో జరిగిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్, చల్లా విశ్వనాథం, దారపురెడ్డి సత్యనారాయణ, వడ్డి సత్యనారాయణ, దారపురెడ్డి కృష్ణ పాల్గొన్నారు.

గంజాయి సమాచారం తెలిపిన వారికి రూ.5 వేల బహుమతి: మంత్రి సుభాష్

ప్రజాశక్తి-రామచంద్రపురం
నియోజకవర్గం తో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లో ఎక్కడైనా గంజాయి సమాచారం తెలిపిన వారికి రూ.5వేలు బహుమతి ఇస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. ఆయన గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఫ్యాక్టరీస్ వద్ద, స్కూళ్లు, కాలేజీల వద్ద, పబ్లిక్ ప్రదేశాల్లో ఎక్కడైనా సరే గంజాయి అమ్మిన సేవించిన సమాచారం వెంటనే మంత్రి సుభాష్‌కి, నియోజకవర్గ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం తెలపిన ఈ సమాచారం తెలియజేసిన వారికి రూ.5 వేలు రివార్డుగా అందజేస్తామన్నారు. వివరాలు తెలిపిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతామన్నారు. . రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు గంజాయి పూర్తిగా అరికట్టాలన్నారు. దీనికి అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన తెలిపారు.

9న యూత్ మారథాన్

ప్రజాశక్తి-అమలాపురం
జిల్లాలో యూత్ ఫెస్ట్ (మారథాన్,క్విజ్) నిర్వహించడానికి మార్గదర్శకాలు రూపొందించినట్లు జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టిబి.నియంత్రణ అధికారి సిహెచ్ వి భరత లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈనెల 9న యూత్ మారథాన్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ ర్యాలీ క్విజ్ గణన పాల్గొనదానికి డిగ్రీ మాస్టర్లు నియమించి విద్యార్థిని, విద్యార్థులను పంపవలసిందిగా కోరామన్నారు. ఈ ర్యాలీని బస్టాండ్ బ్రిడ్జి వద్ద జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు ప్రారంభిస్తారని తెలిపారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం
వైద్య శిబిరాలను పౌరులంతా సద్వినియోగం చేసుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ పిలుపునిచ్చింది. మండలంలోని అన్నంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోర్టు వారి ఆదేశాల మేరకు గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాసరి సత్యనారాయణ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు మరియు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు డాక్టర్ జాన్ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బార్ ప్రెసిడెంట్ సత్యనారాయణ మాట్లాడారు. ఈ శిబిరంలో సచివాలయం సెక్రెటరీ భవాని, 104 వాహనం డిఇఒ విజయ్, ఎంఎల్‌హెచ్ పి.అనిల్ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో కమిషనర్ పర్యటన


స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి - కాకినాడ
వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగరంలోని పలు ముంపు ప్రాంతాలను నగరపాలక సంస్థ కమిషనర్ భావన గురువారం పరిశీలించారు. ఉదయం ఐదున్నర గంటల నుంచే కమిషనర్ వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. లోతట్టు ప్రాంతాలు, రహదారులపై వర్షం నీరు లేకుండా చూడాలన్నారు. ఆనందభారతి, మెయిన్‌రోడ్లలో వర్షం నీరు నిలిచిపోవడాన్ని గమనించారు. ముంపు నీరు ఎలా బయటకు వెళుతున్నదీ అడిగి తెలుసుకున్నారు. డ్రెయిన్ అవుట్ లెట్స్ వరకూ అన్ని చోట్ల శుభ్రం చేయాలని సూచించారు. అధికారులను ఆదేశించారు. ఈదురుగాలులు, వర్షాలకు కూలిన చెట్ల తొలగింపును వెంటనే చేపట్టి నగరవాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ పర్యటనలో ఎంహెచ్ఒ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జ్యోతిర్మయి

ప్రజాశక్తి - పెద్దాపురం
విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మహారాణీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయి అన్నారు. గురువారం స్థానిక మహారాణీ కళాశాలలో 'మాదకద్రవ్యాల వినియోగం - విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం' అనే అంశంపై ప్రిన్సిపల్ అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమంది తమ లాభాల కోసం విద్యార్థులకు మాదకద్రవ్యాలను అలవాటు చేస్తున్నారన్నారు. ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే విద్యార్థుల భవిష్యత్తు శూన్యంగా మారుతుందన్నారు. మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు భళ్ళమూడి సూర్య నారాయణ మూర్తి మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు చెడు ప్రభావాలకు లోనుకాకుండా ఈ మాదకద్రవ్యాల దురలవాట్లకు వెళ్లకుండా ప్రశాంత వాతావరణంలో, క్రమశిక్షణతో చదువు కొనసాగించాలన్నారు. టొబాకో అండ్ యాంటీ డ్రగ్స్ నోడల్ ఆఫీసర్ ఎన్‌ఎస్‌ఎస్ నారాయణమూర్తి, కళాశాల అధ్యాపకులు డి.గంగాధరుడు మాట్లాడారు.

విన్యాసాల ద్వారా విపత్తుల రక్షణపై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న లావణ్య

ప్రజాశక్తి - కాకినాడ
విపత్తులు సంభవించినప్పుడు సమర్థవంతంగా రెస్క్యూ కార్యకలాపాలు నిర్వహించేలా జిల్లాలో మెగా విపత్తు నిర్వహణ విన్యాసాలు నిర్వహించనున్నట్లు విపత్తుల నిర్వహణ శాఖ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.లావణ్య తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ఎన్‌డిఆర్ఎఫ్ బృందం కమాండర్ మన్మోహన్ యాదవ్‌తో కలిసి రెవెన్యూ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో రాబోయే 20 రోజుల్లో విపత్తుల నివారణ చర్యల మీద, విపత్తు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, విపత్తు తరువాత జరిగే పరిణామాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై ప్రజలకు, విద్యార్థులకు, ఆసుపత్రి సిబ్బందికి, రసాయన ఫ్యాక్టరీల సిబ్బందికి శిక్షణ, అవగాహన కల్పించనున్నారని తెలిపారు. ఇందుకోసం విజయవాడ నుంచి ఎన్‌డిఆర్ఎఫ్ బృందం రావడం జరిగిందన్నారు. జిల్లాలో తుపాను ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన 6 మండలాల్లో మెగా విపత్తు నిర్వహణ విన్యాసాలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో ట్రైనింగ్ అధికారి జగదీష్, అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరును ఎన్‌డిఆర్ఎఫ్ బృందంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.

జీవితంలో వ్యాయామం భాగం కావాలి

ప్రజాశక్తి - కాకినాడ
ప్రస్తుత ఆధునిక కాలంలో ప్రతిఒక్కరూ తమ జీవితంలో వ్యాయామం ఒక భాగంగా చేసుకోవాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి అన్నారు. గురువారం జీజీహెచ్ ప్రాంగణంలో ఆర్థోపెడిక్ వైద్య విద్యార్థులు ఏర్పాటు చేసిన అవగాహనా ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్య విద్యార్థులు వ్యాయామం ఆవశ్యకత తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డా.లావణ్య కుమారి మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో ఎవరూ శారీరక కష్టం లేకుండా జీవనం సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఒ డాక్టర్ అనిత, ఫిజియోథెరపీ హెచ్ఒడి డాక్టర్ లకమన సాయినాథ్, ఆర్థో వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-అమలాపురం
జిల్లా నైపుణ్య కమిటీ అధికారులు స్థానికంగా లభించే కొబ్బరి, ఆక్వా ముడి ఉత్పత్తులను విలువ ఆధారితంగా మార్చే రంగంలో శిక్షణ నిచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా నైపుణ్య కమిటీ సమావేశం కలెక్టర్, కమిటీ చైర్మన్ ఆర్.మహేష్ కుమార్ అధ్యక్షతన కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ దూర ప్రాంతాలకు వలసలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆ విధంగా కాకుండా స్థానికంగా లభించే ముడి సరుకు ఆధారంగా విలువ ఆధారిత రంగాల్లో నైపుణ్యత పెంపొందించే దిశగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా శిక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో మండల వారిగా 18- 45 మధ్య వయసు గల నిరుద్యోగ యువత ను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల యాజమాన్య పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి-అంబాజీపేట
ఖరీఫ్ లో ఎరువుల యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ శాఖ అధికారులు గురువారం అవగాహన కల్పించారు. పి.గన్నవరం ఎడిఎ ఎస్.జె.వి.రామ్మోహనరావు మాట్లాడుతూ ఖరీఫ్ పంటలు, ఎరువుల యాజమాన్యం ప్రధాన పోషకాలు ఆయన నత్రజని భాస్వరం, పొటాష్, ఎరువులు సూటి రూపంలో వాడితే ఖర్చు తగ్గుతుందని అన్నారు. ఐరుసుమండలి వ్యవసాయ శాఖాధికారి సిహెచ్ డి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్న రైతులు నత్రజని ఎరువు మూడు దఫాలుగా, భాస్వరం ఎరువు దుక్కిలో ఒకేసారి పటాస్ రెండు దఫాలుగా వాడాలని సూచించారు. కోకోనట్ ఫార్మర్ సిఇఒ గోపాలకృష్ణ రసాయనిక ఎరువులతో పాటు పచ్చిరొట్ట, కంపోస్ట్ వాడకం వలన సేంద్రియ కర్బనం పెరిగి సూక్ష్మ పోషకాలు పంటకు అందుతాయన్నారు. జీవన ఎరువులైన పోస్ఫో బ్యాక్టీరియా వాడుకోవాలని ఏఓ సూచించారు.

CHANGE OF NAME
I, KOMATLAPALLI VENKATA SUBBA RAO (New Name), S/o VEERA VENKATA SATYANARAYANA, Previously called KOMTLAPALLI VENKATA SUBBA RAO (Old Name), H.No.1-135, New Ramalayam Street, Kaldhari (V), Undraajavaram (M), West Godavari Dist, 534329. Aadhar No.43052115764. Now Changed my Name as KOMATLAPALLI VENKATA SUBBA RAO (New Name), from KOMTLAPALLI VENKATA SUBBA RAO(Old Name). Today onwards use my name for all further Transactions.

CHANGE OF NAME
I, KOMATLAPALLI SWARNA KUMARI, W/o KOMATLAPALLI VENKATA SUBBA RAO (New Name), Previously Called KOMTLAPALLI SWARNA KUMARI (Old Name), H.No.1-135, New Ramalayam Street, Kaldhari (V), Undraajavaram (M), West Godavari Dist, 534329. Aadhar No.753252790361. Now changed my husband name as KOMATLAPALLI SWARNA KUMARI (New Name), from KOMTLAPALLI SWARNA KUMARI (Old Name). Today onwards use by name for all further Transactions.

యానాం వార్తలు


అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

సమస్యలపై గళమెత్తిన ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం
యానంలో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అసెంబ్లీలో గళమెత్తారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శాశ్వత వైద్యులు లేక ప్రజలకు నాణ్యమైన వైద్యం అందడం లేదని వాపోయారు. తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. 1996లో సంభవించిన భారీ తుపాను వల్ల పక్కా ఇల్లు నిర్మాణానికి రూ.35 వేలు మంజూరు చేశారని, ప్రస్తుతం ఆ గృహాలు శిథిలావస్థలో ఉన్నాయని, వాటి స్థానంలో కొత్తవి నిర్మించేందుకు రూ.5 లక్షలు చొప్పన మంజూరు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి స్పందించి నిధులు కేటాయించాలని కోరారు. యానంలో నిరుపేదలు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం చాలామంది దరఖాస్తు చేసుకున్నారని, ఆ దరఖాస్తులను పరిష్కారం చూపాలని కోరారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: ఎంఎల్ఎ


సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతుల

ప్రజాశక్తి - గండేపల్లి
నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం కావాలని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చెలగల దొరబాబు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతం మనమే అభివృద్ధి చేసుకోవడం సాధ్యమని, అందుకు రాజకీయాలకు అతీతంగా సహకరించాలని సూచించారు. సాగు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం, వంటి ముఖ్యమైన అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల ద్వారా ఆయన తెలుసుకున్నారు. ఈ సమావేశానికి రాని అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఎంపిడిఒ హనుమంతరావుకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు వారి గ్రామాల్లో నెలకున్న సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు, వైస్ ఎంపిపికందుల రాజా, కందుల చిట్టిబాబు, తహశీల్దార్ చిరంజీవి, జాస్తి వసంత్, అడబాల అంజనేయులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి - పెదపూడి
అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కేతా తులసి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, ఎంపిడిఒ ఆశా జ్యోతి, వైస్ ఎంపిపిలు కరెడ్ల వెంకన్నబాబు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర కొవ్వూరు 2nd Addl. Civil Judge (Junior Division) వారి కోర్టులో
E.P. 7/2024, O.S. 99/2021
Between:
DHR: కనిరెడ్డి రామ సుబ్బారెడ్డి
JDRs: 1. లోలబట్టు వీరాంజనేయరాజు
2. గ్రంధి కమల
To:
2) గ్రంధి కమల, W/o. ఎస్.వి.ఎస్.మూర్తి, డో.నెం. 78-16-8/4, కటారి నగర్, రాజమహేంద్రవరం, తూ||గో||జిల్లా.
పై నెంబరు దావాలో Pass కాబడిన డిక్రీ షరతుల ప్రకారంగా డిక్రీ సొమ్ము దాఖలుకై DHR పేర క్రమమైన క్రయ దస్తావేజు వ్రాయించి రిజిస్టరు చేయించమని కోరుచూ DHR మీపయి పై నెంబరున E.P. దాఖలు చేసినందున అందుకు మీకు ఏమయినా అభ్యంతరములున్న ఎడల మీరు ది. 28-08-2024వ తేదీన ఉదయం 10.30 గం||లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయి తెలియపరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షముందు తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియచేయడమైనది.
ముల్లంగి వాసుదేవరెడ్డి, అడ్వకేట్
కొవ్వూరు, సెల్: 8686430719

IN THE COURT OF THE MACT CUM CHIEF JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
IA.No. 1832 OF 2024
IN
MV.O.P.No. 14 OF 2024
BETWEEN:
1. M.Raghuram(Died) per LR
2. Masabathula Manorama.
...Petitioner/Petitioner.
...Proposed Petitioner/Petitioner.
AND
Sri Lalitha Enterprises Industries Private Limited and others.
...Respondents/Respondents.
To,
K.Rajesh S/o Prakasa Rao, Age: Major, Occ: Driver of Lorry bearing No. AP-39-U-6597, R/o:H.No. 5-167/2, Katravulapalli, Jaggampeta, East Godavari District, Andhra Pradesh State - 533437.
...Respondent/Respondent No.3.
Please take notice that the guardian and mother of the petitioner has filed the above O.P. against you No.3 and other respondents for claiming compensation for the injuries sustained by the petitioner in a road accident which was occurred on 18-07-2023 in which I.A.No. 1832/2024 is filed to implead the gaurdian and mother of the petitioner as petitioner No.2 in array of petitioner. The said I.A.No. 1832 of 2024 is posted to 11.09.2024 at 10.30 AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before this Hon'ble Court by 10.30 AM in person or through your counsel, failing which the matter will be decided on your absence. Hence this notice.
//BY ORDER OF THE COURT//
M. VIJAY REDDY
ADVOCATE
2-2-647/A/58, Saibabanagar, Shivam Road, Bagh Amberpet, Hyderabad